AP 4PG 29 07 2025 TUESDAY qxp_Layout 1 29-07-2025 05:16 AM Page 2



## సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం



యాడికి , జూలై 28 (అనంత ప్రభ)

సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య అన్నారు. సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద నుండి పెద్ద గరిడి వీధి లాలెప్ప కాలనీలో టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కాలనీలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, రవికుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ నాయుడు, గండికోట లక్ష్మణ్, వెలిగండ్ల ఆదినారాయణ, దడియాల అది, నంద్యాల రంగస్వామి, తాంద్ర విక్రమ్, తిరు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



యాడికి , జూలై 28 (అనంత ప్రభ)

యాడికి మండలం అంతట సోమవారం భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకను ప్రజలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని చిన్న వేపమాను వీధి సమీపంలోని నాగుల కట్టకు మరియు లాలెప్ప కాలనీలోని పుట్ట వద్ద మహిళలు ఇంటి నందు నాగదేవతకు ప్రీతికరమైన నువ్వులతో చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూలుతో చేసిన దారాన్ని పుట్టకు చుట్టి తరువాత ఇంటి సభ్యుల చేతికి రక్షలాగా కడతారు. ఇలా నియమ నిష్టలతో ఆచరించిన వారికి సర్వ దోషాలు తొలగి మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. నాగుల చవితి రోజున ఉపవాసం ఉండడం వల్ల మనసు శరీరం శుద్ధి అవుతాయని, నాగుల చవితి నాడు ప్రత్యేక పూజలు చేయడం ద్వారా ఆరోగ్యం శ్రేయస్సు లభిస్తాయని, గ్రహదోషాలు ఇతర సమస్యలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

## వేతనాలు సకాలంలో చెల్లించాలి



అనంతపురం, జూలై 28 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గ్రీవెన్స్ కలెక్టర్ ఆఫీస్ నందు గురుకుల పాఠశాలలో సీట్లు కొరకు మరియు రోడ్ల విషయం నందు మరియు సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తున్న గురుకుల పాఠశాలలో వేతనాల విషయమై ,డిఆర్ఓ గారికి ఇవ్వడం జరిగింది. అందులో బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు గవ్వల ఓబులేసు ముండ్ల ప్రభాకర్ నరేంద్రబాబు పాల్గొనడం జరిగింది ప్రజల పట్ల సమాజ్ పార్టీ ఎప్పుడు పోరాటం చేస్తుందని వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకొని రాజ్యాధికారం వైపు నడవాలని సూచించారు జై భీమ్ జై కాన్సిరాం..

## హజరత్ బీబీ జైనబ్బి అమ్మవారి ఉర్సు పోస్టర్ ను విడుదల చేసిన పయ్యావుల శ్రీనివాసులు



ఉరవకొండ, జూలై 28 (అనంత ప్రభ)

ఉరవకొండ లో ప్రసిద్ధ గాంచిన హజరత్ బీబీ జనబ్బి అమ్మవారి ఉర్సు కు సంభందించిన పోస్టర్ ను దర్గా కమిటీ సభ్యులు సోమవారం అనంతపురం పట్టణంలో పయ్యావుల శ్రీనివాసులు తో విడుదల చేశారు.,ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు పయ్యావుల శ్రీనివాసులు ని శాలువా కప్పి పూలమలలతో సన్మానించి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## 30 న వైసిపి విస్తృతస్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున కదలిరండి మండల కన్వీనర్ బాల పోతన్న



ఆత్మకూరు, జూలై 28 (అనంత ప్రభ)

రాష్ట్ర వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై 30-7-2025 బుధవారం రోజున రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే , వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ , టీవీ టవర్ మెయిన్ రోడ్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తారు. కావున రాప్తాడు నియోజకవర్గం పరిధిలోనే ఆత్మకూరు మండల వైసిపి నాయకులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు, సర్పంచులు,గ్రామ అనుబంధ విభాగాలు అధ్యక్షులు,మరియు సభ్యులు వై.యస్.ఆర్.సీపీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు, అభిమానులు, అందరూ కలిసి వైసీపీ విస్తృతస్థాయి సమావేశానికి తప్పక హాజరు కావాలని ఈ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆత్మకూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బాల పోతన్న ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్, మరియు ప్రింట్ మీడియా పాత్రికేయ మిత్రులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని కవరేజ్ చేయవలసిందిగా మనవి.

## శ్రీ గుండు నాగప్ప స్వామి శ్రావణమాసం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ



కూడేరు, జూలై 28 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు చోళసముద్రం గ్రామాల మధ్యన వెలసినటువంటి పురాతన శ్రీ గుండు నాగప్ప స్వామి (నాగదేవత) కు శ్రీ గుండు నాగప్ప స్వామి దేవస్థానం శ్రావణమాసం

నాగుల చవితి సోమవారం తో ప్రారంభ కావడం వల్ల చుట్టుపక్కల గ్రామ ప్రజలు వచ్చి స్వామికి పాలు పోసి పూజలు చేయడం ప్రారంభించడంతో సోమవారం రోజు అశేష భక్తులు శ్రీ గుండు నాగప్ప స్వామి యొక్క పూజలో పాల్గొన్నారు , అదేవిధంగా ఈ నెలలో ప్రతి శనివారము, ఆదివారము చుట్టుపక్కల గ్రామాల భక్తాదులు మరియు కర్ణాటక నుంచి కూడా వచ్చి స్వామికి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ఆదివారము స్వామికి భజన మరియు పెద్ద ఎత్తున అన్న సంతర్పా కార్యక్రమాలు జరుగును. భవిష్యత్తులో శ్రీ గుండు నాగ స్వామికి ప్రతి సంవత్సరం నాగుల చవితి కి ఉత్సవాలు (తేరు) జరపాలని ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు చేయాలని ,ఆలయ గోపురం నిర్మించాలని పెద్దలు నిర్ణయించడమైనది. కావున భక్తులందరూ కూడా గుండు నాగప్ప స్వామి యొక్క దేవాలయం వాటి యొక్క ఉత్సవాలు ఆలయం అభివృద్ధి జరగాలని భక్తులు నుండి విరాళాలు కోరడమైనది. కావున ఈ మహా దైవ యజ్ఞానికి ఆధ్యాత్మికంగా అందరూ భాగసాప్తములు కావాలని భక్తులు ప్రతి ఒక్కరు స్వామి వారి కృపకు పాత్రలు కాగలరని మనవి.

## స్ఎఫ్ఐ సింగనమల మండల నూతన కమిటీ ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాచేపల్లి సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు తరీమల గిరి



శింగనమల, జూలై 28 (అనంత ప్రభ)

విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ మండల మహాసభను సోమవారం నాడు జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచపల్లి సూర్యప్రకాష్, తరిమెల.గిరి మాట్లాడుతూ! విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సింగనమల మండల కేంద్రముగా అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఈ విద్యార్థి ఉద్యమాలలో భాగంగానే సింగనమల మండల కేంద్రంలో దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వం బాలికల వసతిగృహాన్ని ప్రారంభించేలా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారని అన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కోసం నిర్విరామ కృషిచేసి మధ్యాహ్న భోజనంతోపాటు పాఠ్యపుస్తకాలు జూనియర్ కళాశాల విద్యార్థులకు అందేలా కృషి చేశామన్నారు. ఇలాంటి అనేకమైన ఉద్యమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సింగనమల మండల కేంద్రముగా జరిగాయని అన్నారు. భవిష్యత్తులో కూడా సింగనమల మండలానికి సంబంధించి జూనియర్ కళాశాల ఆట స్థలన్నీ పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే సింగనమల నియోజకవర్గ దశాబ్దాల కల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేలా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేసేలా, తాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించేలా ఉద్యమిస్తామన్నారు. ఈ ఉద్యమాలను మరింత ఉధృతం చేయడానికి సింగనమల మండలానికి సంబంధించి నూతన మండల కమిటీ ఎన్నుకున్నామన్నారు. సింగనమల ఎస్ఎఫ్ఐ నూతన మండల కార్యదర్శిగా నవీన్, అధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా అమృత రాజ్, సహాయ కార్యదర్శిగా భాస్కర్ అదేవిధంగా మండల కమిటీ సభ్యులను ఏడు మందిని ఎన్నుకున్నామన్నారు. భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో వీరు మరింత కృషి చేసేలా ఉద్యమిస్తారని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హర్ష, బాబు, కిరణ్, ఉదయ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం





యాడికి , జూలై 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు మొదలైన వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అలాగే మన తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గారు యాడికి మండలములో తాగునీటి సమస్య లేకుండా చేయడం, రైతులకు తన సొంత నిధులతో యాడికి కాల్వ పూడికతీత పనులను చేపట్టి ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా కృషి చేస్తున్నారని వీటన్నిటిని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిమి చరణ్, విశ్వనాధ్, చలమారెడ్డి, పరిమి సోమశేఖర్ నాయుడు, తిరంపురం నీలకంఠ, రవి కుమార్ రెడ్డి, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహ చౌదరి, వెలిగండ్ల ఆదినారాయణ, దడియాల ఆది, పరిమి శ్రీహరి, నంద్యాల రంగస్వామి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాకే ముసలయ్య



అనంతపురం, జూలై 28 (అనంత ప్రభ)

ఎపి ఎరుకల సంక్షేమ సంఘం రెజి నెం 102/16 ఎరుకల జాతి అభివృద్ధి కోసం ఎరుకల జాతి ఐకమత్యం కోసం ఎరుకల జాతి హక్కుల సాధన కోసం సామాజిక సేవా దృక్పథంతో, అభివృద్దే ధ్యేయంగా, జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని కాపాడుట కోసం, సంఘం బలోపేతం చేయుటకోసం, రాష్ట్ర అధ్యక్షులు కుంభ రాంబాబు మరియు కమిటీ సమిష్టి నిర్ణయం మేరకు అంతపురం టౌన్ అనంతపురం జిల్లా వాస్తవ్యులు ఎరుకల తెగ ఆత్మీయులు, నీతికి నిజాయితీకి మంచికి మారుపేరు, ఉత్సాహవంతులు గౌరవనీయులు సాకే ముసలయ్య వీరి సేవలు జాతికి, సంఘానికి, అవసరమని భావించి వారిని ఆహ్వానించడంతో వెంటనే అంగీకరించడం శుభపరిణామంతో 20-07-2025న రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా రాష్ట్ర కమిటీ సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలుపుటకు సంతోసిస్తూ, వారిని స్వాగతిస్తూ, రాష్ట్ర కమిటీ తరపున అన్ని జిల్లా ల కమిటీల తరుపున హార్ధిక శుభాభివందనాలు

## ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ లో అవార్డులు అందుకున్న సర్పంచ్ హనుమంతు రెడ్డి




కూడేరు, జూలై 28 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలో పి. నారాయణపురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి "బెస్ట్ పొలిటిషన్" గా ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యారు. దాంతో (ఐ ఎస్ డి ఎన్ ) ఢిల్లీ వారు బెంగళూరులోనే ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ది బెస్ట్ పొలిటిషన్ గా శిక్షణ పొందిన అనంతరం బెంగుళూరు నగరం నందు "ది బెస్ట్ పొలిటిషన్" గా ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్లో ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి సర్పసూక్త క్షీరాభిషేకం నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, జూలై 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రావణమాసం శుద్ధ చవతి పుబ్బ నక్షత్రన సోమవారం రోజు ఉదయం 9:30 గంటలకు ఆలయ అర్చకులు భక్తి శ్రద్ధలతో నాగల చవితి పర్వదిన సందర్భంగా సర్ప సూక్త పరాయణం పాలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలలో మహిళ భక్తులు పాల్గొని నాగదేవత విగ్రహాలకు పాలు పోసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శింగనమల మండలంలోని శోధనపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



శింగనమల, జూలై 28 (అనంత ప్రభ)

శింగనమల మండలంలోని శోధనపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తెలుపుతూ ఇంటింటికీ కర పత్రాలను పంపిణీ చేయడం జరిగింది.అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . అలాగే పింఛన్ ను పెంచి, పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు అండగా నిలిచారు."సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజాప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఎంతో సంతోషానిచ్చింది. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం గురించి వివరించడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్ర గతిని మార్చే అభివృద్ధి ప్రణాళికలను కూడా వివరించడం జరిగింది.

